క్లుప్తంగా

డ్రోన్‌తో పంటలకు పిచికారి



డ్రోన్‌తో పంటకు పిచికారి చేస్తున్న దృశ్యం

పెద్దముడియం : రైతులు ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గుచూపుతున్నారు. గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడటం, పంటలు ఏపుగా పెరగటంతో రైతులు డ్రోన్‌లతో పంటలకు పిచికారి చేస్తున్నారు. మండలంలోని ఎన్.కొట్టాలపల్లెకు చెందిన కంది, మిరప పంటలకు రైతులు డ్రోన్‌తో పురుగు మందును పిచికారి చేశారు. డ్రోన్‌లకు అమర్చిన డ్రమ్ములో 12 లీటర్ల పురుగు మందును పిచికారి చేయవచ్చు నని రైతులు తెలిపారు. 12 లీటర్ల మందును పిచికారి చేసినందుకు డ్రోన్ యజమాని రూ. 500 బాడుగు తీసుకుంటున్నట్లు రైతులు తెలిపారు.

అరటిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



కోమన్నూతలలో అరటి పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

లింగాల : అరటి సాగులో మరింత దిగుబడులు సాధించాలంటే రైతులు మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించాలని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు దత్తారెడ్డి, సునీల్‌కుమార్‌లు తెలిపారు. శుక్రవారం మండలంలోని కోమన్నూతల, తాతిరెడ్డిపల్లె గ్రామాల్లో సాగు చేసిన అరటి పంటలను వారు పరిశీలించారు. 2022–23 సంవత్సరం పురస్కరించుకుని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పరిశోధనలపై కోమన్నూతల ఆర్‌బీకేలో అరటి రైతులకు సమావేశాన్ని నిర్వహించారు. అరటి మొక్కల ఎంపిక, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు వంటి యాజమాన్య పద్ధతులను పాటించాలని, భూసార పరీక్షలు నిర్వహించుకుని అందుకు అనుగుణంగా ఎరువులు వినియోగించడంవల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఓ రాఘవేంద్రారెడ్డి, కోమన్నూతల, తాతిరెడ్డిపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

స్టేట్‌బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ


జమ్మలమడుగు రూరల్ : స్టేట్‌బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్‌బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (అమరావతి) హేమ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో జమ్మలమడుగు స్టేట్‌బ్యాంక్ మేనేజర్ కృష్ణనాయక్ అధ్యక్షతన డ్వాక్రా మహిళ సంఘాలు, ఖాతాదారులకు బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ఏ బ్యాంక్ ఇవ్వని అతి తక్కువ వడ్డీతో రుణాలు స్టేట్‌బ్యాంక్‌లో ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ నారాయణరావు, ఫీల్డ్ అధికారి యలబందరెడ్డి, సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, వంగల నాగేంద్ర పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలి

కడప అర్బన్/ కడప కల్చరల్: పిల్లలు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. కవిత అన్నారు. కడప నగరంలోని చిన్నచౌక్‌లో వున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం బాసట స్వచ్ఛంద సేవాసంస్థ సహకారంతో పిల్లలకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

పొలతలకు తరలివచ్చిన భక్తజనం

- ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు
- నేడు శివపార్వతుల కల్యాణం



పొలతలకు చేరుకున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో మల్లేశ్వరస్వామి

పెండ్లిమర్రి : పొలతల క్షేత్రానికి శుక్రవారం జిల్లా నలుమూల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం స్వామి వారికి వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, మహాన్యసాక రుద్రాభిషేకం, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, ఈఓ మహేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఘాట్ వద్ద ఒన్‌వే కావడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ అలవలపాటి ముకుందారెడ్డి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించి మల్లేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నిఘా నేత్రంలో పొలతల క్షేత్రం

పొలతలలో వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు పొలతల క్షేత్రం చూట్టూ జిల్లా ఎస్పీ కె.కె.ఎన్.అన్బురాజన్ ఆధ్వర్యంలో కడప డీఎస్పీ వెంకటశివారెడ్డి పర్యవేక్షణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బందో బస్తుపై ఎస్పీ పోలీసులకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మల్లేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

నేడు శివపార్వతుల కల్యాణోత్సవం

పొలతల క్షేత్రంలో శనివారం ఉదయం 10 గంటలకు ముత్యాల తలంబ్రాలతో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఈఓ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. అనంతరం రాత్రి 10 గంటలకు రథోత్సవం అక్కదేవతల గుడి వరకు ఉంటుందన్నారు.

ముస్తాబైన శివాలయాలు

కమలాపురం : పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదినాన్ని శనివారం వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈ ఉత్సవాల కోసం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వెలసిన శివాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మండలంలోని చదిపిరాళ్లలో వెలసిన శ్రీఅగస్త్యేశ్వరస్వామి ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయాన పరమ శివునికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఉదయం 10 గంటటకు పార్వతీ పరమేశ్వరులకు కల్యాణాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. కమలాపురం పడమట వీధిలో పాతాళ సోమేశ్వరస్వామి ఆలయంలో దర్శనాలు, అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మధుసూధన శర్మ తెలిపారు. పెద్దచెప్పలి, సంబటూరు, మీరాపురం, గంగవరం, రాయునిపేట, కోగటం, దాదిరెడ్డిపల్లె, రామాపురం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు, మైలవరం మండలాల్లోని శివాలయాల్లో కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తిచేశారు. శనివారం ఆలయాలలో అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ అధికారులు ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

లింగాల : మండలంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు ముస్తాబయ్యాయి. పార్నపల్లె కోనమల్లేశ్వరాలయం, అంబకపల్లె సిద్దేశ్వరాలయం, కర్ణపాపాయపల్లె భూలింగేశ్వరాలయం, లింగాల వరసిద్ధేశ్వరాలయం, బోనాల చినంబావి శివాలయం, అక్కులగారిపల్లె, ఇప్పట్ల, మురారిచింతల, దొండ్లవాగు, వెలిదండ్ల తదితర గ్రామాల్లోని శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. లింగాలలోని జడలయ్య మఠంలో వేడుకలను నిర్వహించనున్నారు. ఆయా ఆలయాలలో శనివారం ఉదయం నుంచి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. భక్తుల జాగరణ నిర్వహించేందుకు చెక్కభజన, ఆర్కెస్ట్రా, హరికథలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నేడు బొందలకుంటలో శివపార్వతుల కల్యాణం

ముద్దనూరు : మండలంలోని బొందలకుంట గ్రామంలో వెలసిన పురాతన శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో శనివారం శివపార్వతుల కల్యాణం ఉదయం 11 గంటలకు జరుగుతుందని, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం గ్రామంలో బసవేశ్వరస్వామి రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో రేపు (ఆదివారం) ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, వంటి, ఒళ్లు నొప్పులకు వైద్య పరీక్షలు అందిస్తారన్నారు. ప్రముఖ చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మవ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ గుండె జబ్బు నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఏంట్రాలజిస్ట్ డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఎండోస్కోపీ, కోలోనిసోకపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ప్యాంక్రియాస్ క్యాన్సర్లకు ఆసుపత్రిలో 24 గంటలు ఆపరేషన్లు చేస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

మామిడిలో పురుగు నివారణకు చర్యలు



మామిడిలో పూత పిందెను పరిశీలిస్తున్న హెచ్‌ఓ

వేంపల్లె : మామిడి తోటల్లో రైతులు పురుగు నివారణకు చర్యలు పాటించాలని హెచ్‌ఓ రెడ్డయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అలిరెడ్డిపల్లెలో మామిడి తోటలను ఆయన పరిశీలించారు. మామిడి ప్రస్తుతం పూత, పిందె దశలలో ఉన్నాయని.. పూతపైన నల్ల తామర పురుగును కొత్తగా గుర్తించడం జరిగిందని.. మిరప పంటను ఆశించిన ఇండోనేషియ పురుగు మామిడిపైకి కూడా వచ్చిందన్నారు. దీని నివారణకు సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు, రైతులు పాల్గొన్నారు.

రాముని పిలుపు- వడ్ల వొలుపు కార్యక్రమం

వేంపల్లె : పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం రాముని పిలుపు–వడ్ల వొలుపు కార్యక్రమం నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వి.రాజారావు తెలిపారు. ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు భాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఆలయ అర్చకులు ప్రసాద్‌శర్మ వడ్లకు పూజ నిర్వహించి అనంతరం ఆయోధ్య, భద్రాద్రి రామయ్యకు తలంబ్రాల కల్యాణం, వడ్లు వొలిచే కార్యక్రమం నిర్వహించామన్నారు. రాబోయే శ్రీరా మనవమి ఉత్సవాలలో భాగంగా భద్రాచలం, అయోధ్యలో నిర్వహించే శ్రీసీతారాముల వారి కల్యాణోత్సవానికి అవసరమైన కోటి తలంబ్రాల బియ్యం కోసం కోటి వడ్లలో భాగంగా తమ వంతు వడ్లు వొలిచే అవకాశం తమకు దక్కిందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పంచ శివలింగ దివ్య దర్శనం



దివ్య దర్శనానికి ఉంచిన శివ లింగం

కమలాపురం : ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయంకు చెందిన బ్రహ్మకుమారీస్–కమలాపురం ఆధ్వర్యంలో పంచ లింగ దివ్యదర్శనంను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీరాధాకృష్ణ మందిరంలో వారు నవరత్నాలతో ఐదు రంగులలో శివ లింగాలు ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు ఈ శివ లింగాలు ఇక్కడే ప్రదర్శనకు ఉంచుతామని భక్తులు దర్శించుకోవాలని వారు తెలిపారు. కాగా సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని పంచ శివలింగాలను దర్శించుకున్నారు. మహాశివరాత్రి గురించి బ్రహ్మకుమారీస్ భక్తులకు వివరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. అంతకు ముందు పరమాత్మ, ఆత్మ పరిచయం లేజర్ షో ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ జిల్లా కోఆర్డినేటర్ బీకే గీతా బెహన్‌జీ, ఎస్ఎస్‌వై గురువు నాగరాజు, పుత్తా సరళక్క, బీకే శివజ్యోతి సిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాక్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల రూరల్ : పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న నేషనల్ అకాడమి కన్‌స్ట్రక్షన్స్‌లో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని న్యాక్ ఇన్‌చార్జి రాకేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఆసక్తి గల అభ్యర్థులు న్యాక్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 90 రోజులపాటు అకాడమిలో ఉచిత శిక్షణతోపాటు హాజరైన వారికి భోజన వసతి, యూనిఫాం ఉచితంగా అందిస్తామన్నారు. కేంద్రం ప్రభుత్వంచే సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. డిప్లమో బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ సివిల్స్, మెకానికల్ వారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. 18 ఏళ్ల నుంచి 34 ఏళ్ల వయస్సు వున్న వారు తమ ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతా నకలు, నాలుగు కలర్ పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తీసుకుని వచ్చి న్యాక్ అకాడమిలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 9985142155, 9000517637 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

రవీంద్రారెడ్డి గెలుపునకు కృషి చేయాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపునకు కృషి చేయా లని ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి పిలుపునిచ్చా రు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. త్వరలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రవీంద్రారెడ్డిని బలపరచడంతో ఆయన గెలుపునకు మొదటి ప్రాదాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గ్రామాల వారిగా ఓటర్ల జాబితా అందుబాటులో ఉందని నాయకులు జాబితాను తీసుకుని ఓటర్లను సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరయ్యయాదవ్, శేఖర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, రాఘవయాదవ్, సాంబశివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడైన ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని తన సోదరుడు వెన్నపూస రమకాంత్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం వేంపల్లె మండలంలో పలు చోట్ల తిరిగి పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు.

లింగాల : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాల ని శుక్రవారం అంబకపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్ర చారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో రవీంద్రారెడ్డికి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధి పనులకు రైతులు సహకరించాలి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్‌రెడ్డి



మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్‌రెడ్డి

లింగాల : మండలంలోని పార్నపల్లె చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి వేముల మండలం నల్లచెరువుపల్లె వద్ద నిర్మించనున్న భారీ నీటి ప్రాజెక్టు వరకు ఏర్పాటు చేస్తున్న భారీ ఎత్తిపోతల పథకం పైపులైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు సహకరించాలని జీఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్‌రెడ్డి కోరారు. రైతుల భూముల సేకరణ నిర్వహణపై శుక్రవారం అంబకపల్లె గ్రామ రైతులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరా భూమికి రూ.2.39 లక్షల నష్టపరిహారం అందిస్తారన్నారు. అయితే జిల్లా కలెక్టర్ అనుమతులలో 172 శాతం పెంచి ఎకరాకు రూ.6.50 లక్షలు అందిస్తారన్నారు. ఇందుకు రైతులు సహకరించాలన్నారు. అయితే తమకు ఎకరాకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు వెంగల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగభూషణరెడ్డి, గంగిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఇండోర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం
- మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



మీడియాతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, తదితరులు

పులివెందుల టౌన్ : అన్ని వసతులు కలిగిన మనదేశంలోని ఇండోర్‌ను ఆదర్శంగా తీసుకుని పులివెందుల మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లుతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల మున్సిపాలిటీని మోడల్ టౌన్‌లో భాగంగా ఆదర్శంగా తీర్చిదిద్దాలని సంకల్పించారన్నారు. అందుకు అనుగుణంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారంతో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఇండోర్ పర్యటనకు వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ ఉన్న ఏర్పాట్లను చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. అక్కడి అధికారులు, రాజకీయ నాయకులు ఒక ప్రణాళికతో ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అక్కడి ప్రజలు కూడా అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారన్నారు. తడి, పొడి చెత్తను వేరే చేయు విధానంలో ఎన్నో కొత్త పద్ధతులతో ఎరువును తయారు చేయడం, అనేక ఉపకరణాలను తయారు చేయడం ఎంతో బాగుందన్నారు. ప్రజలు కూడా ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా చెత్త బుట్టలో వేసి పారిశుధ్య సిబ్బందికి అందించడం క్రమశిక్షణతో కూడుకున్నదన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. అదే తరహాలో పులివెందులకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. వచ్చే సోమవారం నుంచి ఇందుకు సంబంధించిన కార్యాచరణ చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

జగనన్న కాలనీలోని ఇళ్ల పరిశీలన



జగనన్నకాలనీలో ఇళ్లను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ కృష్ణయ్య

ఎర్రగుంట్ల : స్థానిక నగర పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను శుక్రవారం హౌసింగ్ పీడీ కృష్ణయ్య తమ హౌసింగ్ బృందంతో కలసి పరిశీలించారు. బీబీఎల్, బీఎల్, ఆర్ఎల్, ఆర్‌సీ దశలలో ఉన్న ఇళ్లను పరిశీలించి బిల్లుల మంజూరు విషయంలో అవకతవకలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తాహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, హౌసింగ్ డీఈ విజయబాబు, ఇన్‌చార్జి ఏఈ రవికుమార్, మున్సిపల్ ఏఈ సందీప్, హౌసింగ్ వర్కింగ్ ఇన్‌స్పెక్టర్, సెక్రటరీలు పాల్గొన్నారు.

అలరించిన నాట్య ప్రదర్శన



నాట్యం చేస్తున్న చిన్నారులు

ఎర్రగుంట్ల : మహాశివరాత్రి పండుగ సందర్భంగా పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న మహేశ్వనగర్ కాలనీలో వెలసిన శ్రీ ఉమా మహేశ్వరిస్వామి దేవస్థానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను శుక్రవారం ని ర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు కౌన్సిలర్ టి.వెంకట్రామిరెడ్డి, టి.రామకృష్ణారెడ్డిలు పిల్లలకు బ హుమతులు అందజేశారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పులివెందులలో శనగల కొనుగోలు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏడీఏ, తదితరులు

వీరపునాయునిపల్లె : బుడ్డ శనగలను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న రేటు కంటే ఎక్కువ ధరతో శనగలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.4.400 ఉండగా ప్రభుత్వ మద్దతు ధర రూ.5.335 ఉందన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా కొనుగోలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని ముద్దనూరు రోడ్డు సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏడీఏ అశోక్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం శనగల కొనుగోలుకు సంబంధించి క్వింటా రూ.5335లతో కొనుగోలు చేసిందన్నారు. రైతులు శనగలు కొనుగోలు చేయాలంటే తమ పేర్లను రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, ఏఓ నాగలక్ష్మి, లింగాల, వేముల ఏఓలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : రైతులు శనగల కొనుగోలు విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దు అని ఆర్డీఓ జి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో శనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని రైతుల వద్ద నుంచి సేకరించే శనగలు ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల మేరకు కచ్చితంగా ఉండాలన్నారు. డివిజన్ పరిధిలో జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, ముద్దనూరు, కొండాపురం, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, చాపాడు, రాజుపాళెం దువ్వూరు మండల కేంద్రాలలో రైతులు పండించిన శనగలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. శనగలకు సంబంధించిన డబ్బులు రైతు ఖాతాలలోనే నేరుగా జమ అవుతుందన్నారు. ప్రభుత్వం దళారులు ఇచ్చె ధరల కంటే ఎక్కువ ఇస్తుందన్నారు. రైతులు తమ పంటల కొనుగోలుపై మండల వ్యవసాయాధికారులను, రెవెన్యూ అధికారులను, మార్క్‌ఫెడ్ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.